క్లుప్తంగా

పోషకాహారంపై అవగాహన కల్పించాలి



బచ్చన్నపేట: గ్రామీణ ప్రాంతాల్లోని గర్భిణులు, బాలింతలు, కిషోర బాలికలు, పిల్లలకు పోషకాహారంపై అవగాహన కల్పించాలని జెడ్పీ చైర్‌పర్సన్ గిరబోయిన భాగ్యలక్ష్మి అన్నారు. మంగళవారం మండలంలోని గోపాల్‌నగర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలోని అంగన్‌వాడీలో ఈసీసీ ఎగ్డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలకు ఎత్తుకు తగిన బరువు ఉండేలా చూస్తూ వారికి పౌష్టికాహారం అందించాలన్నారు. అనంతరం చిన్నారులకు పౌష్టికాహారం ప్రొఫైల్ కార్డులు అందించారు. అదే విధంగా మండలంలోని అంజయ్యనగర్, బండనాగారం, కట్కూర్ గ్రామాల అంగన్‌వాడీ కేంద్రంలో ఈసీసీ ఎగ్డే ఉత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు మనోహర, కవిత, కార్యదర్శులు భరత్‌కుమార్, కవిత, అంగన్‌వాడీ టీచర్లు పస్తం లక్ష్మి, చెన్యూరి భాగ్యలక్ష్మి, సుంకోజు రజిత, ఘణపురం కవిత, ఆయాలు పాల్గొన్నారు.

సృజనాత్మకతతో కూడిన విద్యను అందించాలి

నర్మెట: పుట్టిన ప్రతీ బిడ్డకు మొదటి ఆరు సంవత్సరాలే కీలకమని మంచి అలవాట్లు, కథలు, పాటలు, వర్క్‌బుక్స్‌తో వ్యక్తిత్వవికాసం పెంపొందించే దిశగా సృజనాత్మకతతో కూడిన విద్యను అందించాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జి.సుమతి అన్నారు. అమ్మాపురంలోని అంగన్‌వాడీ సెంటర్లలో మంగళవారం గ్రాడ్యుయేషన్ డేను నిర్వహించిన సందర్భంగా ఆమె మాట్లాడారు. టీచర్లు బండి తార, కుంటి రాంబాయి, చెక్కిళ్ళ రజిత, ఏఎన్‌ఎం అనసూయ, ఆశాలు, పిల్లల తల్లులు తదితరుల పాల్గొన్నారు.

లింగాలఘణపురం: మండల కేంద్రంలోని రామచంద్రగూడెం అంగన్‌వాడీ కేంద్రంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గ్రాడ్యుయేషన్ డేను సూపర్‌వైజర్ హంసమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా 3–5 ఏళ్ల లోపు చిన్నారులకు ప్రొగ్రెస్ కార్డులను అందజేశారు. అంగన్‌వాడీ టీచర్ అనిత, ఏఎన్‌ఎం శోభారాణి, పంచాయతీ కార్యదర్శి ఆంజనేయులు, ఆశ వర్కర్ పద్మ, ఆయా రేఖ పాల్గొన్నారు.

బీజేపీతోనే దేశాభివృద్ధి



పాలకుర్తి: బీజేపీతోనే దేశ అభివృద్ధి సాధ్యమని జిల్లా అధ్యక్షుడు ఆరుట్ల దశమంత రెడ్డి అన్నారు. మంగళవారం పాలకుర్తి మండలం నుంచి మాజీ ప్రజా ప్రతినిధులు బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ పల్లెకు ప్రధాని మోదీ నిధులు మంజూరు చేసి అభివృద్ధికి కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వేల్పుల లక్ష్మి దేవరాజ్, సహకార సొసైటీ డైరెక్టర్ ఈర్ల రాజు, కమ్మగాని శ్రీకాంత్, నిరంజన్ రెడ్డి, పబ్బ సంతోష్, దొంగరి మహేందర్, దుంపలి సంపత్, సోమాజీ, వెంకటరెడ్డి, ముస్కు మల్లారెడ్డి, బక్క నవీన్, ప్రశాంత్, భూక్య బాలు, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీతోనే సమగ్రాభివృద్ధి

దేవరుప్పుల: బీజేపీ ప్రభుత్వంతోనే దేశ సమగ్రాభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ మండల అధ్యక్షుడు కాసాని సత్తయ్య అన్నారు. మంగళవారం మండలంలోని కోలుకొండలో వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి అరూరి రమేశ్‌ను గెలిపించాలని ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు కాసాని సత్తయ్య మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షుడు భాగాల నవీన్ రెడ్డి, సురేష్, రాజు, సదానందం పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక



రఘునాథపల్లి: మండలకేంద్రానికి చెందిన మాజీ జెడ్పీటీసీ మారుజోడు రాంబాబు ఎమ్మెల్యే కడియం శ్రీహరి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. హనుమకొండలో నియోజకవర్గ కోఆర్డినేటర్ పింగళి వెంకట్‌రెడ్డి, కడియం శ్రీహరి ఆయనకు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్లమెంట్ ఎన్నికల్లో కావ్యను భారీ మెజార్టీతో గెలిపించాలని కడియం సూచించినట్లు రాంబాబు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్‌చందర్ రెడ్డి, జెడ్పీటీసీలు బొల్లం అజయ్, గుడి వంశీధర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్, మేకల నరేందర్, పోకల శివకుమార్ ఉన్నారు.

జహంగీర్‌ను గెలిపించాలి

జనగామ రూరల్: నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటం చేసే సీపీఎం భువనగిరి ఎంపీ అభ్యర్థి ఎండీ జహంగీర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు పుప్పాల శ్రీకాంత్ కోరారు. మంగళవారం మండలంలోని అడవికేశ్వాపూర్ గ్రామంలో ఆయన ఇంటింటి ప్రచారం చేపట్టారు. మండల కార్యదర్శి నరేందర్, ధర్మభిక్షం, లక్ష్మయ్య, పోచయ్య,మల్లయ్య, రామయ్య పాల్గొన్నారు.

ఘనంగా హనుమాన్ శోభాయాత్ర



జనగామ: సంతోషిమాత ఆంజనేయ స్వామిలో అర్చన చేస్తున్న పూజారి శ్రీనివాస్ శర్మ

హనుమాన్ జయంతిని పురస్కరించుకుని చేపట్టిన వీరహనుమాన్ శోభాయాత్ర జిల్లా వ్యాప్తంగా మంగళవారం ఘనంగా జరిగింది. పట్టణంతోపాటు జిల్లాలోని పలు హనుమాన్ ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేసి శోభాయాత్రను పురవీధుల్లో నిర్వహించారు. మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. భారీ సంఖ్యలో ప్రజలు, భక్తులు, ఆయా పార్టీల నాయకులు పాల్గొన్నారు. పోలీసులు ప్రత్యేక బందోబస్తు చర్యలు చేపట్టారు.

– జనగామ



జనగామ: హనుమాన్ శోభాయాత్రలో కోలాటం ఆడుతున్న మహిళలు



శ్రీరాంనగర్‌లో హనుమాన్‌కు పాలాభిషేకం చేస్తున్న పూజారి మోహన్‌కృష్ణ భార్గవ



జనగామ: ఉమామహేశ్వరాలయంలో తమలపాకులపై శ్రీరామ నామం రాసిన భక్తులు



జనగామ: శోభాయాత్రలో బీజేపీ నాయకులు



జనగామ: మజ్జిగ అందజేస్తున్న వాసవీక్లబ్ సభ్యులు



బచ్చన్నపేట: పూజలు చేస్తున్న భక్తులు



లింగాలఘణపురంలో శోభాయాత్ర

బెల్టు షాపులు ఎత్తివేయాలి



నిరసన తెలుపుతున్న గ్రామస్తులు

తరిగొప్పుల: బెల్టు షాపులను ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ మండలంలోని బొంతగట్టు నాగారం గ్రామస్తులు మంగళవారం జీపీ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో విచ్చలవిడిగా బెల్టు షాపులు ఏర్పాటు చేసి రాత్రీపగలు తేడా లేకుండా మద్యం విక్రయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే గ్రామంలో బెల్టు షాపులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. బెల్టు షాపుల నిర్వహణపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతుంటే సంబంధిత శాఖ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. శ్రీనివాస్, ఎదునూరి నర్సింహులు, జింక రాజు, మర్రి ఓదేలు, రాజు, కుమార్,రాజు, పరుషరాములు, రాజలింగం, రాజు తదితరులు పాల్గొన్నారు.

నిధుల దుర్వినియోగంపై విచారణ

రఘునాథపల్లి: మండలంలో మరుగుదొడ్ల నిధుల దుర్వినియోగం చేశారనే ఫిర్యాదు మేరకు మంగళవారం జిల్లా స్వచ్ఛ భారత్ మిషన్ కోఆర్డినేటర్ కరుణాకర్ మండల అధికారులతో కలిసి గ్రామ పంచాయతీలో విచారణ జరిపారు. డీడబ్ల్యూఎస్‌సీ కమిటీ ద్వారా మరుగుదొడ్ల నిర్మాణాలకు ప్రభుత్వం మంజూరు చేసిన నిధులు దుర్వినియోగానికి పాల్పడ్డారని, ఇందుకు సంబంధించి తగిన విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని మండల కేంద్రానికి చెందిన ఠాకూర్‌గ్యానేషన్‌సింగ్ ఇటీవల కలెక్టర్‌కు ఫిర్యాదు చేశాడు. దీంతో గ్రామంలో నిర్మించిన 151 మరుగుదొడ్ల బిల్లుల చెల్లింపు అక్విటెన్స్ రికార్డులను ఎస్‌బీఎం పరిశీలించారు. లబ్ధిదారులకు తమరకు మరుగుదొడ్ల బిల్లులు పూర్తిగా రాలేదని, విచారణ అధికారి ముందు వాపోయారు. చెక్ బుక్కులు, గతంలో పనిచేసిన కార్యదర్శులు అందుబాటులో లేకపోవడంతో త్వరలో మళ్లీ విచారణ చేపడతామని విచారణ అధికారి పేర్కొన్నారు. విచారణలో ఎంపీడీఓ గార్లపాటి శ్రీనివాసులు, ఎంపీఓ వెంకటేశ్వర్లు, జీపీకార్యదర్శి కవిత పాల్గొన్నారు.

పోగొట్టుకున్న బంగారం, నగదు అప్పగింత



బాధితురాలికి బ్యాగు అందజేస్తున్న సీఐ రాజు

స్టేషన్‌ఘన్‌పూర్: పాలకుర్తికి చెందిన మహిళ స్టేషన్ ఘన్‌పూర్‌లో ఆటోలో 3 తులాల బంగారు ఆభరణాలు, రూ.50వేల నగదు ఉన్న బ్యాగ్‌ను పోగొట్టుకోగా స్థానిక పోలీసులు 24 గంటల్లో సదరు బ్యాగ్‌ను తిరిగి బాధితురాలికి అప్పగించిన సంఘటన మంగళవారం జరిగింది. ఘన్‌పూర్ సీఐ ముస్కు రాజు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పాలకుర్తికి చెందిన రామక రాజేశ్వరి వ్యక్తిగత పనులపై పాలకుర్తి నుంచి స్టేషన్‌ఘన్‌పూర్‌కు సోమవారం ఆటోలో వచ్చింది. ఘన్‌పూర్ బస్టాండ్‌లో ఆటో దిగిన ఆమె తనవెంట తెచ్చుకున్న బ్యాగ్‌ను ఆటోలో మర్చిపోయింది. ఆమె ఒక్కసారిగా ఆందోళనకు గురై స్థానిక పోలీసులను ఆశ్రయించింది. సీఐ ముస్కు రాజు ఆధ్వర్యంలో ఎస్సై వినయ్, క్రైం సిబ్బంది రవిప్రసాద్, మారుతి, కుమారస్వామి బస్టాండ్‌లో ఉన్న సీసీ కెమెరాల ద్వారా సదరు ఆటోను గుర్తించారు. సదరు బ్యాగ్‌ను గుర్తించి బాధితురాలికి పోలీస్‌స్టేషన్‌లో అందించారు.

జయప్రదం చేయండి

స్టేషన్‌ఘన్‌పూర్: మడికొండలో నేడు(బుధవారం) నిర్వహించనున్న జనజాతర బహిరంగ సభకు ముఖ్య అతిథిగా సీఎం సీఎం రేవంత్‌రెడ్డి హాజరవుతున్నారని, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల బాధ్యులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని జెడ్పీస్టాండింగ్ కమిటీ చైర్మన్, ఘన్‌పూర్ జడ్పీటీసీ మారపాక రవి కోరారు. డివిజన్‌కేంద్రంలో మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. పీఏసీఎస్ డైరెక్టర్ చింత ఎల్లయ్య, పార్టీ నాయకులు పడిశాల వెంకటేష్, కలకోల మైసయ్య, అనీల్ పాల్గొన్నారు.

దేవరుప్పుల: కాంగ్రెస్ వరంగల్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్య గెలుపు కోసం నేడు మడికొండలో తలపెట్టిన సీఎం పర్యటనను జయప్రదం చేయాలని ఆ పార్టీ సీనియర్ నాయకుడు, పీఏసీఎస్ డైరెక్టర్ పెద్ది కృష్ణమూర్తి ప్రకటనలో పిలుపునిచ్చారు.

అనుమానాస్పద స్థితిలో యువకుడి మృతి

● హత్యా..ఆత్మహత్యా..!?



కారులో మృతి చెంది ఉన్న జక్కుల సంపత్

లింగాలఘణపురం: మండలంలోని కుందారానికి చెందిన జక్కుల సంపత్ (30) అనే యువకుడు మంగళవారం అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. మధ్యాహ్నం 2గంటల ప్రాంతంలో ఇంట్లో నుంచి తన కారులోనే వెళ్లిన సంపత్ సాయంత్రం 5 గంటల ప్రాంతంలో పాలకుర్తి–కుందారం రోడ్డులో కాసీంగానికుంట సమీపంలో రోడ్డు పక్కనే అతని కారులో మృతి చెంది ఉన్నాడు. సంఘటనకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. జక్కుల సంపత్ ఆంధ్ర, వైజాక్ తదితర ప్రాంతాల నుంచి పాడి పశువులను కొనుగోలు చేస్తూ వ్యాపారం చేస్తున్నాడు. మంగళవారం మధ్యాహ్నం 2 గంటలకు ఇంట్లో నుంచి బయటకు వెళ్లిన సంపత్ పాలకుర్తికి చెందిన మిత్రుడితో కలిసి జనగామ వైపు వెళ్లాడు. తిరిగి సాయంత్రం 5గంటల ప్రాంతంలో అదే కారులో ఒక్కడే మృతి చెంది ఉన్నాడు. చాలా సేపు కారు రోడ్డు పక్కనే ఆగి ఉండడంతో అటుగా వెళ్లేవారు గుర్తించి చూడగా అందులో సంపత్ మృతి చెంది ఉన్నాడు. విషయం కుటుంబ సభ్యులకు, పోలీసులకు తెలుపగా సంఘటన స్థలానికి చేరుకొని కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు. పోలీసులు శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం జనగామ ఏరియా ఆస్పత్రికి తరలించారు. మృతుడికి తల్లిదండ్రులతో పాటు భార్య, ఆరు నెలల చిన్నారి ఉంది. ఎస్సై చింత రాజును ప్రశ్నించగా కుటుంబ సభ్యులు ఇంకా ఫిర్యాదు చేయలేదని, పోస్టుమార్టం నివేదిక అనంతరం వాస్తవాలు తెలుస్తాయని వివరించారు. మధ్యాహ్నం ఇంట్లో నుంచి ఒక్కడే బయటకు వెళ్లిన సంపత్ కుందారం శివారు వరకు కారులో ఒక్కడే వచ్చాడా..? ఇంకా ఎవరైన తీసుకొచ్చి ఇక్కడ వదిలి వెళ్లిపోయారా..? అనే విషయాలు తెలియలేదు. పశువుల వ్యాపారంలో ఏమైనా గొడవలు జరిగి హత్యకు దారి తీసిందా లేదా తానే ఏమైన కారణాలతో ఆత్మహత్యకు పాల్పడ్డాడా అనే విషయాలు తెలియాల్సి ఉంది.

కాంగ్రెస్‌కు ఓటేస్తే అన్నీ ‘బందే’..



మాట్లాడుతున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

నర్మెట: కాంగ్రెస్‌కు ఓటేస్తే సంక్షేమ పథకాలన్నీ ‘బందే’ నని రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ భువనగిరి అభ్యర్థి క్యామ మల్లేశంను గెలిపించాలని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గండిరామారం, డీసీ తండా, మాన్సింగ్ తండా, ఆగాపేట, ఇసుబాయితండా, లోక్యతండా, మచ్చుపహాడ్, ఇప్పలగడ్డ, గుంటూర్‌పల్లిలో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఆయన కాంగ్రెస్ పాలనపై ధ్వజమెత్తారు. ప్రచారంలో ఎంపీపీ తేజావత్ గోవర్ధన్, జెడ్పీటీసీ మాలోత్ శ్రీనివాస్, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎండి గౌస్, రాష్ట్ర నాయకులు గద్దల నర్సింగారావు, ఇమ్మడి శ్రీనివాస్‌రెడ్డి, పార్టీ మండల శాఖ అధ్యక్షుడు చింతకింది సురేష్, ఉమ్మడి మండలాల కన్వీనర్ పెద్ది రాజిరెడ్డి, వైస్‌ఎంపీపీ మంకెన ఆగిరెడ్డి, మండల కోఆర్డినేటర్ నీరటి సుధాకర్, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యతోపాటు విలువలు నేర్పించాలి



బహుమతుల ప్రదానం చేస్తున్న సీఐ సాయిరమణ

నర్మెట: విద్యార్థులకు విద్యతోపాటు విలువలు నేర్పించాలని వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించే విదంగా బోధన ఉండాలని సీఐ మినుకూరి సాయి రమణ అన్నారు. శ్రీచైతన్య స్కూల్ మొదటి వార్షికోత్సవం సందర్భంగా మండలంలోని వినాయక గార్డెన్స్‌లో సోమవారం రాత్రి ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడారు. వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన పోటీల విజేతలకు అతిథులు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో శ్రీచైతన్య స్కూల్ ఏసీఓ ఉమేష్, ప్రిన్సిపాల్ మహేశ్వరం రాజేశ్వర్, అతిథులు పాతూరి మల్లారెడ్డి , ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

పరీక్ష సామగ్రి పంపిణీ



పరీక్ష ప్యాడ్‌లు అందజేస్తున్న స్రవంతి

జనగామ రూరల్: మండలంలోని వెంకిర్యాల గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న వలబోజు స్రవంతి సహకారంతో రూ.10వేల విలువైన పరీక్ష సామగ్రిణి మంగళవారం విద్యార్థులకు అందజేశారు. తన ఉన్నతికి కారణమైన తండ్రి, హెచ్‌ఎం ఆంజనేయులు పదవీ విరమణ సందర్భంగా అందజేసినట్లు స్రవంతి తెలిపారు. దూడల రమేష్, లక్ష్మి, లలిత, విద్యారాణి, జగదాంబ, స్వరూప పాల్గొన్నారు.

కొనసాగుతున్న ప్రత్యేక పూజలు

రఘునాథపల్లి: మండలంలోని వెల్ది గ్రామంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో శ్రీ గంగాదేవి విగ్రహ ప్రతిష్టామహోత్సవాన్ని మంగళవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. పూజారుల మంత్రోచ్ఛారణాలతో గంగాదేవిని అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రతిష్ఠించారు. యాదవ కుల పెద్దలు రాపాక వెంకటయ్య, నక్కల ఆశయ్య, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు ఇలబోని ఐలయ్య, పాల్గొన్నారు.

ఘనంగా హోమం పూజలు

స్టేషన్‌ఘన్‌పూర్: మండలంలోని ఇప్పగూడెం గ్రామంలో ముదిరాజ్‌ల కులదైవమైన పెద్దమ్మతల్లి, గ్రామదేవత ఎల్లమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాల్లో భాగంగా రెండో రోజు మంగళవారం ఘనంగా హోమం పూజలు, పెద్దమ్మతల్లి విగ్రహానికి జలాభిషేకం పూజలు చేపట్టారు. పెద్దమ్మతల్లి–ఎల్లమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠాపన కమిటీ చైర్మన్ పిట్టల శ్రీనివాస్‌ముదిరాజ్ ఆధ్వర్యంలో పురోహితులు, వేదపండితులు మంత్రోచ్చరణల మధ్య పూజలు శాస్త్రోక్తంగా చేపట్టారు.

కొనసాగుతున్న పునఃప్రతిష్ఠాపన ఉత్సవాలు

జఫర్‌గఢ్: మండల కేంద్రంలోని ఉమా నీలకంఠ పరమేశ్వరస్వామి ఆలయంలో ధ్వజస్తంభ పునఃప్రతిష్ఠాపన పూజా కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. మంగళవారం భక్తిశ్రద్ధలతో ధాన్యాధివాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. కాగా, చివరి రోజున ధ్వజస్తంభ పునఃప్రతిష్ఠాపనతో పాటు శివకల్యాణం తదితరు పూజ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పూజారి శేషుశర్మ తెలిపారు.

దుర్గమ్మతల్లికి రాజయ్య పూజలు

మండలంలోని సూరారం గ్రామంలో దుర్గమ్మ పండుగ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య దుర్గమ్మ తల్లికి మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఎల్లమ్మతల్లికి ప్రత్యేక పూజలు

చిల్పూరు: రాజవరం గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎల్లమ్మతల్లి ఉత్సవాలు వేదపండితుల మంత్రోచ్చరణల మధ్య నిర్వహించిన ప్రత్యేక పూజలతో ముగిశాయి. గౌడ సంఘం అధ్యక్షుడు బైరగోని రమేష్, ఉపాధ్యక్షుడు రంగు రవి, రంగు రమేష్, బైరగోని ఎల్లయ్య, బుచ్చయ్య, మల్లయ్య, రమేష్, కోటి, రత్నాకర్, సాయి, వేణుగోపాల్, కుమార్ పాల్గొన్నారు.

బోనస్ అందించాలి

● మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు



ధాన్యాన్ని పరిశీలిస్తున్న ఎర్రబెల్లి

దేవరుప్పుల: అకాల వర్షంతో తడిసిన ధాన్యాన్ని బేషరతుగా కొనుగోలు చేస్తూ ప్రభుత్వం ప్రకటించిన రూ.500 బోనస్ అందజేయాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని దేవునిగుట్ట తండాలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి బాధిత రైతులతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం తదుపరి ఎన్నికల మీద దృష్టి సారిస్తూ ప్రజా సమస్యలను విస్మరిస్తున్నారని విమర్శించారు. రాజకీయాలకు అతీతంగా రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు పల్ల సుందర్‌రామిరెడ్డి, మండల పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తీగల దయాకర్, చింత రవి, మాజీ మండల అధ్యక్షుడు బస్వ మల్లేషమ్, వీరారెడ్డి అశోక్‌రెడ్డి, వంగ అర్జున్, అధ్యక్షుడు రామ్‌సింగ్, ఎంపీటీసీ యాకు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

మోదీని మూడోసారి ప్రధాని చేయాలి



మాట్లాడుతున్న బీరప్ప

బచ్చన్నపేట: బీజేపీకి ఓటు వేసి మూడోసారి మోదీని ప్రధాని చేయాలని ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు, డోర్నకల్ అసెంబ్లీ ఇన్‌చార్జ్ బేజాడి బీరప్ప కోరారు. మంగళవారం మండల కేంద్రంలో మండలంలోని అన్ని గ్రామాల నాయకులు కార్యకర్తలు భారీ ర్యాలీని నిర్వహించి భువనగిరిలో ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్ నామినేషన్‌కు తరలివెళ్లారు. అనంతరం మండల అధ్యక్షుడు చిమ్ముల నరేందర్‌రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. భూర నర్సయ్యగౌడ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. నాయకులు బళ్ల శ్రీనివాస్, బేజాడి సిద్దులు పెండెం నాగేష్, వేములవాడ సీతారాములు, దొంతుల చెంద్రమౌళి, గీస సందీప్ తదితరులు పాల్గొన్నారు.

నేడు కంటి వైద్యశిబిరం

స్టేషన్‌ఘన్‌పూర్: తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్, శివునిపల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు దస్తగిరి ఇంటి ఆవరణలో నేడు (బుధవారం) ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు హనుమకొండ శరత్ మ్యాక్స్ విజన్ వారిచే ఈ శిబిరం నిర్వహిస్తున్నందున కంటి సమస్యలు ఉన్న వారు వినియోగించుకోవాలని కోరారు.

సంక్షిప్త సమాచారం

‘ప్రజల్లో విద్వేషాలను రెచ్చగొడుతున్న మోదీ’



పాలకుర్తి టౌన్: పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ ప్రజల్లో విద్వేశాలను రెచ్చగొడుతూ మాట్లాడుతున్నారని సీపీఐ ఎంఎల్ లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్ రాజా అన్నారు. మంగళవారం పాలకుర్తిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రధాని మోదీ హిందూ–ముస్లింల మధ్య చిచ్చు పెట్టే విధంగా మాట్లాడుతున్నారని తెలిపారు. గుజరాత్ రాష్ట్రంలో మోదీ ప్రసంగంపై కేంద్ర ఎన్నికల కమిషన్ ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. పార్టీ పోటీ చేయని ప్రాంతంలో ఇండియా కూటమిని బలపరుస్తుందని చెప్పారు. జిల్లా ఇన్‌చార్జ్ అనంతోజు రజిత , జీడి సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

రఘునాథపల్లి: రఘునాథపల్లి బస్టాండ్ సమీపంలోని అండర్‌పాస్ వద్ద లక్ష్మి–సంధ్య వైన్స్‌ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని రఘునాథపల్లి ఎస్సై దూదిమెట్ల నరేష్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ రోజు రోజుకూ ఉష్ణోగ్రతలు పెరుగుతున్న దృష్ట్యా ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలి వేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. నిర్వాహకులు గర్వందుల అశోక్‌గౌడ్, ఎర్రోళ్ల శ్రీనివాస్‌గౌడ్, అనిల్‌గౌడ్, నరేష్‌గౌడ్ ఉన్నారు.

విద్యార్థులకు నగదు అందజేత

చిల్పూరు: పాఠశాలకు క్రమం తప్పకుండా 187 పనిదినాలకు 187 రోజులు హాజరైన విద్యార్థులకు నగదు అందజేసినట్లు హెచ్‌ఎం దాసి శ్రవణ్‌కుమార్ తెలిపారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో మంగళవారం పాఠశాలకు క్రమం తప్పకుండా హాజరైన బోడపట్ల శ్రీజ, గుజ్జేటి అఖిల, అన్నం వర్షితలకు సోషల్ స్టడీ ఉపాధ్యాయుడు ఒక్కొక్కరికి రూ. 500లు, ఆంగ్ల ఉపాధ్యాయురాలు జుబేదా రూ. 100 చొప్పున నగదును అందజేశారు.

చర్యలు తప్పవు

చిల్పూరు: గ్రామంలో ఎవరైనా బహిర్భూమికి ఆరు బయటకు వెళ్తే చర్యలు తీసుకుంటామని పంచాయతీ కార్యదర్శి రంగారెడ్డి తెలిపారు. మండలంలోని గార్లగడ్డతండాలో ఈ నెల 29, 30 తేదీల్లో దుర్గమ్మ పండగ నిర్వహణకు గ్రామస్తులు మంగళవారం తేదీలను ప్రకటించారు. ఈ సందర్భంగా రంగారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం మరుగుదొడ్లు నిర్మించుకోవాలని చెప్పినా ఎవరూ పట్టించుకోవడం లేదని, మరుగుదొడ్లు నిర్మాణం చేసుకోని వారు బహిర్భూమికి బయటకు వెళ్తే చర్యలు తీసుకుంటామని చెప్పారు. అందరూ ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతీ ఒక్కరూ మరుగుదొడ్లు నిర్మించుకోవాలని కోరారు.

పట్టుదలతో చదివి ఉన్నతస్థాయికి చేరుకోవాలి

పాలకుర్తి: విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని మండల విద్యాశాఖ నోడల్ అధికారి పోతుగంటి నర్సయ్య అన్నారు. వావిలాల గ్రామంలోని జెడ్పీ స్కూలు విద్యార్థులకు బెంగళూరు స్వచ్ఛంద సేవా సంస్థ వారి ఆధ్వర్యాన ఆయన పాలిటెక్నిక్ పుస్తకాలను మంగళవారం అందజేసి మాట్లాడారు. సీఎంఓ నర్సింహారావు, ఉపాధ్యాయులు సురేందర్ రెడ్డి, రంగాచారి పాల్గొన్నారు.

కావ్య గెలుపునకు కృషి

చిల్పూరు: కాంగ్రెస్ వరంగల్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్య గెలుపునకు కృషి చేస్తామని ఆ పార్టీ నాయకులు అన్నారు. మండలంలోని కృష్ణాజీగూడెం గ్రామంలో మంగళవారం మూడు బూత్‌ల స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నేడు(బుధవారం) కాజీపేట మండలం మడికొండ శివారులో నిర్వహించే సీఎం రేవంత్‌రెడ్డి బహిరంగ సభ అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని కోరారు.

అష్టదళ పాద పద్మారాధన

చిల్పూరు: చిల్పూరుగుట్ట బుగులు వేంకటేశ్వరస్వామి సన్నిధిలో మంగళవారం బంగారు పుష్పాలతో అష్టదళ పాద పద్మారాధన పూజ ఘనంగా నిర్వహించారు. ఆలయ ఈఓ లక్ష్మీప్రసన్న ఆధ్వర్యంలో 108 బంగారు పుష్పాలు, వెండి పాదపద్మంలతో అర్చకులు రవీందర్ శర్మ, రంగాచార్యులు, కృష్ణమాచార్యుల వేదమంత్రాల నడుమ స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు.

ఆర్థికసాయం

జఫర్‌గఢ్: తమ్మడపల్లి (ఐ) గ్రామానికి చెందిన ఇల్లందుల ఎల్లయ్య మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎంపీపీ రడపాక సుదర్శన్ మంగళవారం మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి బాధిత కుటుంబానికి రూ.2 వేల సాయం అందజేశారు.

వాహనాల తనిఖీ

పాలకుర్తి టౌన్: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో కోడ్ నిబంధనలను పాటించాలని సీఐ మహేందర్ రెడ్డి అన్నారు. పాలకుర్తి మండల కేంద్రంలో సీఐ మహేందర్ రెడ్డి, ఎస్సై సాయి ప్రసన్న కుమార్ వాహనాల తనిఖీ మంగళవారం నిర్వహించారు. రెండు ట్రాక్టర్లు, డ్రైవింగ్ లైసెన్సు లేకుండా వాహనం నడుతున్న ద్విచక్ర వాహనాన్ని పట్టుకున్నామని తెలిపారు.

వ్యక్తికి జైలుశిక్ష

లింగాలఘణపురం: మద్యం సేవించి కారు నడిపిన కేసులో కొత్తగూడెం జిల్లా పాల్వంచకు చెందిన ఆదునూరి మహేష్‌కు జనగామ సెకండ్‌క్లాస్ మెజిస్ట్రేట్ వెంకటరామనర్సయ్య రెండు రోజుల జైలు శిక్షతో పాటు రూ.2వేల జరిమానా విధించినట్లు ఎస్సై చింత రాజు తెలిపారు. మహేష్ మద్యం సేవించి కారు నడుపుతూ వస్తుండగా కుందారం క్రాస్ రోడ్డు వద్ద ఎస్సై వాహనాలను తనిఖీ చేస్తుండగా అతనికి డ్రంక్‌అండ్ డ్రైవ్ టెస్టు చేయగా మద్యం తాగినట్లు తేలడంతో కోర్టులో హాజరు పరచగా మేజిస్ట్రేట్ శిక్ష విధించారు.